ప్రజాశక్తి

ఆదివారం 12 జనవరి 2025 5

శ్రీ సత్యసాయి

వడ్డే ఓబన్నకు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ టిఎస్.చేతన్



5365 మెట్రిక్ టన్నుల

సిమెంట్ మాయం..!

◆ ఆరుగురు పిఆర్ ఇంజినీర్లపై చర్యలకు సిఫార్సు ◆ 2022లో మడకశిర నియోజకవర్గంలో అవినీతి బాగోతం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

5365 మెట్రిక్ టన్నుల సిమెంటు మాయమైంది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల్లో భాగంగా ఈ సిమెంట్ కనబడకుండాపోయింది. దీని విలువ సుమారు రూ.2.52 కోట్లు విలువ ఉంటుందని విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు నిగ్గుతేల్చారు. ఇందులో భాగస్వామ్యులైన ఆరుగురు పంచాయతీరాజ్ ఇంజనీర్లపై చర్యలకు ప్రభుత్వం సిఫార్సు చేసింది. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకర్గం పరిధిలోని ఐదు మండలాల సిమెంటు రహదారుల నిర్మాణంలో ఈ అవినీతి అక్రమం చేటు చేసుకుంది. 2022 సంవత్సరంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో ఈ అక్రమాలు చోటు చేసుకున్నాయి. సామాజిక తనిఖీలోనూ ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయి. దీనికి సంబంధించి విజిలెన్సు ఎన్‌పోర్సుమెంటు విచారణలోనూ తేలడంతో చర్యలకు ఉపక్రమించింది.

సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 380 పనులను చేపట్టారు. మడకశిర మండలంలో 129 పనులు, రొళ్ల మండలం పరిధిలో 32 పనులు, గుడిబండ మండలం పరిధిలో 69 పనులు, అమరాపురం 84 పనులు, ఆగళి 66 పనులు చేపట్టారు. వీటికి సంబంధించి మొత్తం 11,713 మెట్రిక్ టన్నుల సిమెంటు అవసరమవగా, 6348 మెట్రిక్ టన్నుల సిమెంటును వినియోగించారు. తక్కిన 5365 మెట్రిక్ టన్నుల సిమెంటు దుర్వినియోగమైనట్టు విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు శాఖ నిగ్గు తేల్చింది. దీని విలువ సుమారు రూ.2.52 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. పనులు చేయకుండానే సిమెంటు బస్తాలు కనబడకుండా పోయాయి. దీంతో నిర్వహణలో విఫలమైన అధికారులపై చర్యలకు సిఫారసు చేసింది.

ఆరుగురు ఇంజనీర్లపై చర్యలకు ఆదేశాలు

మడకశిర నియోజకర్గంలో జరిగిన ఈ దుర్వినియోగంపై చర్యలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గోపాల్‌రెడ్డి ఉన్నారు. ఈయన ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మల్లికార్జున ప్రస్తుతం కాకినాడ డివిజన్‌లో పనిచేస్తున్నారు. రొళ్ళ, అగళి అసిస్టెంట్ ఇంజినీరు నాగన్న, మండల ఇంజనీరుగా పనిచేస్తున్న కె.మద్దిలేటి, మడకశిర మండల ఇంజనీర్ పిఎస్ఎస్ రవికుమార్‌లపై చర్యలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పోరాట యోధుడు వడ్డే ఓబన్న

జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు - పలువురి నివాళి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు వడ్డే ఓబన్న అని పలువురు నాయకులు, అధికారులు కొనియాడారు. వడ్డె ఓబన్న జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా శనివారం నాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టరేట్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో కలెక్టర్ టిఎస్.చేతన్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డిలు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ విజయ సారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, బీసీ సంక్షేమ అధికారులు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న ప్రముఖ పాత్ర వహించారన్నారు. గ్రామ రక్షకుడిగా పనిచేసిన ఆయన జీతాలు రద్దు చేయడంతో గ్రామ రక్షకుల హక్కుల కోసం పోరు సాగించారన్నారు. సుమారు 9 వేల మంది సైనికులతో బ్రిటిష్ వారిని ఎదిరించాడన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహాలు ఏర్పాటుకు కషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, వడ్డెర్ల సంఘం జిల్లా నాయకులు గోగుల చక్రపాణి, పల్లపు జయచంద్ర, కృష్ణమూర్తి, సంపంగి గోవర్ధన్, డాక్టర్ తిరుపతేంద్ర, జెవి.రమణ, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయం నివాళి

పుట్టపర్తి రూరల్: : జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వి.రత్న ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, ఆర్ఐలు మహ్మద్ వలి, మహేష్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ.శ్రీనివాసులు

మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

ప్రజాశక్తి-హిందూపురం

మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 7నెలలు గడుస్తున్నా నేటికీ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం చాలా అన్యాయమని, సమ్మె కాలం నాటి ఒప్పందాలకు సంబంధించిన జిఒలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్(సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు చేపట్టిన రీలే దీక్షలు రెండో రోజు శనివారం కొనసాగాయి. మున్సిపల్ కార్యలయం ఎదుట మోకాళ్లపై నిలబడి కార్మికులు నిరసన తెలిపారు. వీరికి జెడ్పీ.శ్రీనివాసులు, సిఐటియు పట్టణ కన్వీనర్ రాములు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతు గతంలో మున్సిపల్ కార్మికులు చేసిన పోరాటానికి నాటి ప్రతిపక్షం, ప్రస్తుత అధికార ప్రభుత్వ టిడిపి నాయకులు మద్దతు తెలిపి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే మరో సమ్మె, చలో విజయవాడ నిర్వహించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. తక్షణమే గత సమ్మె హామీలైన రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.75వేలకు పెంచాలని, రిటైర్మెంట్ వయసు 62ఏళ్లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కార్మికులకు వర్తింపజేయాలని, దహన సంస్కార ఖర్చులకు ఇచ్చే మొత్తాన్ని రూ.20వేలకు పెంచాలని, ఇంజినీరింగ్ విభాగంలో కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జిఓ 36ను అమలు చేసి క్లాప్ డ్రైవర్లకు జీతాలు చెల్లించాలని కోరారు. మతి చెందిన పారిశుధ్య కార్మికుని కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి జగదీష్, అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, ఉపాధ్యక్షుడు రామచంద్ర, రామంజప్ప, జాయింట్ సెక్రెటరీ చంద్ర, కమిటీ సభ్యులు కవితమ్మ, గంగ రత్న, ఓబుళమ్మ, సుబ్బమ్మ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన క్రీడావిన్యాసాలు

ఆకట్టుకునేలా సత్యసాయి విద్యార్థుల ప్రదర్శనలు

స్పోర్ట్స్ మీట్‌లో ద్విచక్రవాహనంపై ప్రదర్శన చేస్తున్న శ్రీసత్యసాయి విద్యా సంస్థల విద్యార్థులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సత్యసాయి విశ్వవిద్యాలయం విద్యార్థులు నిర్వహించిన క్రీడా విన్యాసాలు అబ్బురపరిచాయి. శనివారం సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో ప్రశాంత్ నిలయం, బందావన్, ముద్దులహళ్లి, అనంతపురం విద్యార్థులు విన్యాసాలు చేశారు. ప్రతి ఏటా జనవరి 11న ఈ క్యాంపస్ విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. స్టేడియంలో వివిధ దేశాల పథకాలతో సుందరంగా అలంకరించారు. సత్యసాయి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ రాఘవేంద్రరావు, ట్రస్టు సభ్యులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. మొదట విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. విద్యార్థులు సాహసోపేత క్రీడా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఉదయం 8 గంటల నుంచి 10-30 గంటల వరకు ఈ క్రీడా విన్యాసాలు జరిగాయి. మోటార్ సైకిల్ విన్యాసాలు, అగ్ని ఒంటల్లో బైక్ చేజింగ్, ఒంటి చక్రంపై విన్యాసాలు, జిమ్నాస్టిక్, లాంగ్ జంప్, కారుపై ఎగరడం, దశావతార నత్యం, భారత రామాయణ ఇతివత్తం నత్యాలు, గోపికలతో కృష్ణుడు నత్యం తదితర భారతీయ సంస్కతి ఉట్టిపడే విధంగా విన్యాసాలు చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఈశ్వరమ్మ హైస్కూల్, వైట్ ఫీల్డ్ నర్సింగ్ పాఠశాల, బందావన్ క్యాంపస్, చిన్నారులు చేసిన వివిధ రకాల నత్యాలు ఆహుతులను అలరించాయి. స్పోర్ట్స్ మీట్ తిలకించడానికి పట్టణ ప్రజలే కాకుండా దేశ విదేశీయులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెటర్నల్ క్రికెట్ ప్లేయర్ కాలి చరణ్, శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

తిలకిస్తున్న సత్యసాయి సెంట్రల్ సభ్యులు

కిరణ్మయితో బాస్కెట్ బాల్ అసోసియేషన్ సభ్యులు

జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు కిరణ్మయి ఎంపిక

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు పట్టణానికి చెందిన జి.కిరణ్మయి ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రా రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుంచి 19వ తేదీ వరకూ చెన్నైలో జరిగే అండర్-17 బాలికల ఎస్‌జిఎఫ్ నేషనల్ గేమ్స్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టుకు జి.కిరణ్మయి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. గతేడాది అక్టోబర్ 26 నుంచి 29వ తేదీ వరకూ పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన టోర్నమెంట్‌లో కిరణ్మయి ప్రతిభ చాటిందని ధర్మాంబ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా, కోచ్ సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. కిరణ్మయి శనివారం చెన్నైకి బయల్దేరి వెళ్లింది. కార్యక్రమంలో కోచ్ హిదయతుల్లా, శెట్టిపి జయచంద్రారెడ్డి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

13, 14న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

తెలుగు సంస్కృతి, గ్రామీణ ఆట, పాటలను నేటి తరం మరచిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ సంక్రాంతి సందర్భంగా ఈ నెల 13, 14 తేదీల్లో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఓ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు తెలిపారు. అందులో సంప్రదాయ ఆటలు, కళల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఇందులో పట్టణ ప్రజలు పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు భాను-8688010509, నాగమణి-9346634715, అజయ్-9000931668, మహేష్-9985163 381, ప్రతాప్: 8884414412, పృథ్వీ-9966492540 సంప్రదించాలన్నారు.

వికలాంగులకు రాయితీపై పెట్రోల్

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

జిల్లాలో వ్యాపారం, ప్రయివేటు సంస్థల్లో పని చేస్తూ మూడు చక్రాల వాహనం ఉన్న వికలాంగులకు పెట్రోల్ రాయితీపై ఇవ్వనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.వినోద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పెట్రోలు సబ్సిడీ కోసం వికలాంగులు దరఖాస్తుతో పాటు సదరన్ సర్టిఫికెట్, పెట్రోలు బిల్లులు, బ్యాంకు ఖాతా పుస్తకం మొదటి పేజీ జిరాక్స్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు మూడు, మూడు చక్రాల వాహనం ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలతో పాటు వ్యాపారం లేదా ప్రయివేటు సంస్థలలో పనిచేస్తున్న ధ్రువీకరణ పత్రం జత చేయాలన్నారు. ఈనెల 21 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిధుల లభ్యత బట్టి ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 08554-232380కి ఫోన్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

గొర్రెల పెంపకందారుల సంఘాలకు ఎన్నికలు

డాక్టర్ శేఖర్

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని వసంతపురం, నడిమిగడ్డపల్లి, పోతుకుంట, గొట్లూరులో ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు ఎన్నికలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని శనివారం ధర్మవరం రూరల్ వెటర్నరీ డాక్టర్ శేఖర్ తెలిపారు. వసంతపురంలో ఈ నెల 18వ తేదీ, పోతుకుంట, నడిమిగడ్డపల్లిలో 25వ తేదీ, గొట్లూరులో ఫిబ్రవరి 5వ తేదీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. డాక్టర్ రమాదేవి, డాక్టర్ స్వర్ణలత ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా 'సోంపాల్యం'

తన ఎంపికకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే కందికుంటను సత్కరిస్తున్న సోంపాళ్యం నాగభూషణం

ప్రజాశక్తి-తనకల్లు

తనకల్లులోని 30 పడకల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని కొక్కంటి క్రాస్‌కు చెందిన టిడిపి సీనియర్ నాయకులు, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సోంపాల్యం నాగభూషణను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియమించినట్లు శనివారం సోంపాల్యం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏళ్లుగా మండలంలో టిడిపి బలోపేతానికి అహర్నిషలు కృషి చేస్తున్నానన్నారు. అనేక ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, ఎంపిలు, స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, తదితర ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా శ్రమించానన్నారు. పార్టీ ఆదేశించిన ఏ కార్యక్రమమైనా శిరసా వహించి తన వంతు పని చేశానన్నారు. ఈ క్రమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని టిడిపి కోసం పని చేసినందుకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నా కష్టం, సిన్సియారిటీ, పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా నియమించారన్నారు. ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని, ఈ పదవికి న్యాయం చేస్తానని తెలిపారు. తనను ఎంపిక చేసిన ఎమ్మెల్యే, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రజక సాధికార సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మిరాశి వేమనారాయణ, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి చేద్దాం

నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి



నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణురెడ్డిలను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి సూచించారు. నూతనంగా మండల కన్వీనర్లుగా నియమితులైన నాయకులు శనివారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి కతజ్ఞతలు తెలిపారు. హిందూపురం పట్టణ ఏ బ్లాక్, బి బ్లాక్ కన్వీనర్‌గా సిఎన్‌పి. నాగరాజు, మన్సూర్ ఖాన్ నియమితు లయ్యారు. హిందూపురం రూరల్ మండల కన్వీనర్‌గా సంతేబిదనూరుకు చెందిన రాము, లేపాక్షి మండల కన్వీనర్‌గా ఎస్.నిసార్ నియమితులయ్యారు. జిల్లా కార్యదర్శిగా తిప్పేరుద్రయ్య, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, మణేసముద్రం గిరి, జిల్లా అధికార ప్రతినిధిగా కొల్లకుంట శివశంకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలో వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ రాజేశ్వరి, సూపర్వైజర్లు రజిత, నాగరాణి తెలిపారు. కరావులపల్లి తండా(ఓసి-పిహెచ్), సిరగా వాండ్లపల్లి(ఓసి), పట్టణంలోని రాజీవ్‌కాలనీ(ఎస్సీ) అభ్యర్థులకు కేటాయించినట్లు వారు తెలిపారు. అర్హులు ఈ నెల 25వ తేదీ లోపు సోమందేపల్లి ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలన్నారు.

సోమందేపల్లి : సోమందేపల్లి ప్రాజెక్టు పరిధిలోని మూడు గ్రామాలలో అంగన్వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ రాజేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణపల్లి (బిసి-బి), గోరంట్ల మండలంలోని రాజీవ్ కాలనీ-1(ఎస్సీ), సింగమవాండ్లపల్లి(ఎస్టీ) అభ్యర్థులకు కేటాయించినట్లు తెలిపారు.

విఐపి క్రికెట్ టోర్నీ ప్రారంభం

మడకశిర : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం జర్నలిస్టులు, పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఐపి సంక్రాంతి ప్రీమియర్ లీగ్ లెదర్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం అయ్యింది. గ్రామీణ సిఐ రాజ్‌కుమార్, టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ హాజరై టోర్నీని ప్రారంభించారు. మొదటి మ్యాచ్ పొలిటికల్ జట్టు, ఉపాధ్యాయ జట్ల మధ్య జరిగింది.

ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద

ప్రజాశక్తి-హిందూపురం

స్వామి వివేకానందుడు భారతజాతికి ఆదర్శప్రాయుడని వక్తలు పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని హిందూపురం రూరల్ మండల పరిధిలోని బిట్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిందూపురానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ సర్వేశ్వర రావు ముఖ్య అతిథిగా, బెంగళూరు కు చెందిన సోమశేఖర్ పాల్గొన్నారు. వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎ.రమేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెలవుల్లోనూ తరగతులా..?

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి

ప్రజాశక్తి-హిందూపురం

సంక్రాంతి సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు సంక్రాంతి సెలవుల్లో సైతం తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఆవేదనకు గురి చేస్తున్నాయన్నారు. విద్యాశాఖ అధికారులను ఇలాంటి విద్యా సంస్థలపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హుస్సేన్, ఆఫ్రిద్, మంజునాథ్, సురేష్, హుస్సేన్, మహేష్, బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి

వి.రాంభూపాల్ పుస్తకాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కదిరి టౌన్

రాంభూపాల్ రాసిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మహమ్మద్ షఫీ, తదితరులు

ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను దెబ్బతీస్తున్నాయని సిపిఎం పట్టణ కార్యదర్శి జిఎల్.నరసింహులు విమర్శించారు. అనంతపురం నగరానికి చెందిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ రచించిన 'ప్రజల ఐక్యతను దెబ్బతీసే విద్వేష రాజకీయాలు, అసమానతలు-ఆర్థిక విధానాలు, రైతులను ముంచుతున్న పాలకుల విధానాలు' అనే మూడు పుస్తకాలను శనివారం విశ్రాంత హెచ్‌ఎం, సుదీర్ఘకాలం ఉపాధ్యాయ ఉద్యమంలో యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకుడిగా పనిచేసిన మహమ్మద్ షఫీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాంభూపాల్ రచించిన ఈ పుస్తకాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించిన అనేక విషయాలు, భావితరాలకు ఉపయోగపడే విలువైన సమాచారం ఉందన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్న విధానాల గురించి సరళమైన పదాలతో అర్థమయ్యేలా రాయడం మంచి విషయం అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగం బాధలు, సరళీకరణ పేరుతో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న పాలకుల విధానాలను స్పష్టంగా వివరించాడన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాల మూలంగా పెరుగుతున్న అసమానతలు, వర్తమాన ఆర్థిక, రాజకీయ, సామాజిక విషయాలను సులభంగా అర్థమయ్యే రీతిలో రాయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్మోహన్, బాబ్జాన్, ముస్తాక్, రామ్మోహన్, ఫాజిల్, రఫీ, ఉదయ్, నారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బత్తలపల్లి

రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజకుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రజక చైతన్య సంఘం అధ్యక్షులు పరమేష్ కోరారు. ఆయన శనివారం బత్తలపల్లిలోని దోబీఘాట్‌ను సందర్శించి రజకుల సమస్యలను వివరించారు. ఆయన మాట్లాడుతూ రజకుల సమస్యలతో పాటు ఆలయ నిర్మాణ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే కమ్యూనిటీ హాల్ మంజూరు చేయించాలని కోరారు. వారికి కేటాయించిన స్థలంలో కొత్తగా బోరు మోటారు ఏర్పాటు చేసి తొట్టెలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రజక చైతన్య సంఘం నాయకులు సత్యమయ్య, రజక సాధికార కమిటీ పార్లమెంట్ కన్వీనర్ రమేష్‌బాబు, బత్తలపల్లి మండల నాయకులు రాఘవంపల్లి ప్రసాద్, సాయినాథ్, మలకాపురం పోతులయ్య. నారాయణస్వామి. శ్రీరాములు, ఆనంద్, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, శివప్రసాద్, నారాయణమ్మ, వరలక్ష్మి, సరోజమ్మ, ఈరమ్మ, నాగరత్న, ముత్యాలమ్మ, మణెమ్మ, భారతి, ఈశ్వరమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబును కలిసిన వడ్డెర్లు

ప్రజాశక్తి-పెనుకొండ

సిఎం చంద్రబాబుకు వడ్డే ఓబన్న చిత్రపటం అందజేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప ఆధ్వర్యంలో శనివారం వడ్డెర సంఘం నాయకులు రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా సిఎం చంద్రబాబు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించినందుకు వడ్డెర సంఘం నాయకులు సిఎంకి కృతజ్ఞతలు తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో వడ్డెర్లకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. వడ్డెర్లకు అన్ని విధాలుగా అండగా ఉండి వారి అభివృద్ధికి కషి చేస్తానని సిఎం తెలిపినట్లు వారు తెలిపారు. అనంతరం వారు చంద్రబాబుకి వడ్డే ఓబన్న చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో వడ్డెర ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ దేవళ్ల మురళి, మల్లెల జయరాం, వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటగిరిపాలెం శ్రీనివాసులు, హనుమయ్య, నాగరాజు పాల్గొన్నారు.

గుంజేపల్లిలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండలంలోని గుంజేపల్లి గ్రామంలో శనివారం వందో ఉచిత పశు గర్భకోశ చికిత్సా శిబిరం నిర్వహించినట్లు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టివి.సుధాకర్ తెలిపారు. శిబిరంలో పశువులను పరీక్షించి చూడి నిర్ధారణ, తదితర పరీక్షలు చేశారు. పాడి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పశువులకు నట్టల నివారణ మందు తాపారు. శిబిరంలో పశు వైద్యుడు రామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

'సత్యకృప' కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

పట్టణంలోని శ్రీసత్యకృప మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం సంక్రాతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంక్రాతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ రంగు రంగుల ముగ్గులు వేసి ప్రతిభను చాటారు. ప్రిన్సిపల్ డోలా పెద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు తమ జీవితాలను కూడా రంగులమయం చేసుకోవాలని సూచించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-గాండ్లపెంట

అంగన్వాడీ సెంటర్‌లో ముగ్గులు వేసిన ఉద్యోగులు

మండలంలోని మల్లమీదపల్లి, సోమయాజులపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లలు హరిదాసు వేషధారణలో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించి, భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మీదేవి, సుమలత, వాసవీ, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

పట్టణంలోని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలలో శనివారం 2011-2014 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థుల గెట్ టు గెథర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రిన్సిపల్, కళాశాల ఏవో కేశవయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవి, మహేష్, కుళ్లాయిరెడ్డి, నరేంద్ర, రఫిక్, ప్రకాష్, రవలి, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నల్లచెరువు

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట శనివారం మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ముందుగా నల్లచెరువులో వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం దేవరింటిపల్లిలో పలు కుటుంబాలను పరామర్శించారు. కుంట్లపల్లెలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రణాళిక రూపొందించామని అందులో భాగంగా రూ. 18 కోట్లతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నాయకులు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చొరవ తీసుకోవాలన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

కదిరిలో వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, తదితరులు

తనకల్లు : మండలంలోని గోళ్లవారిపల్లిలో ఏర్పాటు చేసిన గోకులంషెడ్డును ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా మంజూరైన 53 గోకులం షెడ్లలో 23 షెడ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన 30 షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపిడి రమేష్‌బాబు, తహశీల్దార్ శోభాసువర్ణమ్మ, ఎంపిడిఒ రెడ్డప్ప, మండల మాజీ కన్వీనర్ శంకర్‌నాయుడు, కుంచె ప్రసాద్, దాము, నాయకులు పాల్గొన్నారు.

కదిరిటౌన్ : పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ విజయం బడుగు, బలహీన వర్గాల విజయమన్నారు. వెనుకబడిన వర్గాల ప్రజలు రాజకీయాల్లో రాణించాలనీ, చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించినప్పుడే ఆ వర్గాల్లో అభ్యున్నతి సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో వడ్డెర కులస్తులు డాబా గంగయ్య, సైదాపురం రమణ పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా సాయికుమార్, శివప్రసాద్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వైసిపి జిల్లా నూతన కమిటీని నియమిస్తూ శనివారం ఆ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అందులో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాసపల్లి సాయికుమార్‌ను నియమించారు. సాయికుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించినందుకు అధినేత జగన్, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



గుర్రం శ్రీనివాసరెడ్డి   కోటి సురేష్‌కుమార్   మాదిరెడ్డి జయరామిరెడ్డి

జిల్లా కమిటీలో బత్తలపల్లి నాయకులకు చోటు

బత్తలపల్లి : వైసిపి జిల్లా కమిటీలో మండల నాయకులకు చోటు కల్పించారు. మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాసరెడ్డిని జిల్లా అధికార ప్రతినిధిగా, బత్తలపల్లికి చెందిన కోటి సురేష్‌కుమార్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, గుమ్మలకుంట గ్రామానికి చెందిన మాదిరెడ్డి జయరామి రెడ్డిని మండల కన్వీనర్‌గా నియమించారు. వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబి స్తున్న రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

సోమందేపల్లి : వైసిపి సీనియర్ నాయకులు కంబాలప్పను పార్టీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా, నాగినేనిచెరువు సర్పంచి అంజి నాయక్‌ను జిల్లా యాక్టివిటీ సెక్రటరీగా నియమించారు. వారు మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే రోజుల్లో పార్టీ జెండాను ఎగరవేయడానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా శివప్రసాద్

మడకశిర : వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ శివప్రసాద్‌ను నియమించారు. మాజీ మంత్రి నర్సయ్యగౌడ్ తనయుడు శివప్రసాద్ గతంలో పార్టీ మండల కన్వీనర్‌గా పని చేశారు. శివప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

రొద్దం : వైసిపి జిల్లా కమిటీలో మండల నాయకులకు చోటు కల్పించారు. జిల్లా యాక్టివిటీ సెక్రటరీలుగా తురకలాపట్నం సర్పంచి భర్త గుట్టి నరేంద్రరెడ్డిని నియమించారు. నమ్మకం ఉంచిన పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శివప్రసాద్(మడకశిర)   సాయికుమార్(ధర్మవరం)   అంజినాయక్, కంబాలప్ప (సోమందేపల్లి)

రేణుకా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణంలోని రేణుకా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు శనివారం అరుదైన శస్త్రచికిత్స చేసి ఓ మహిళ కడుపులో ఉన్న 7 కిలోల కణితిని తొలగించారు. వైద్యులు తెలిపిన వివరాలు నల్లచెరువు మండలంలోని దిగువపల్లికి చెందిన మంజుల ఆరేళ్లుగా పొట్టవాపుతో ఇబ్బంది పడుతోంది. ఈ నెల 8వ తేదీ రేణుకా హాస్పిటల్‌కు వచ్చింది. వైద్యులు డాక్టర్ రేణుకారెడ్డి, డాక్టర్ రిషితరెడ్డి, డాక్టర్ విజయ్‌బాబు, డాక్టర్ భాస్కర్‌నాయక్ ఆమెకు శస్త్ర చికిత్స చేసి కడుపులో నుంచి 7 కిలోల కణితిని తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. వారితో పాటు డాక్టర్ అశోక్ కుమార్‌రెడ్డి ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న రేణుకా ఆసుపత్రి వైద్యులు

జీవో-117 రద్దుపై ఎస్‌టియు హర్షం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం జీవో-117 రద్దు చేయడం పట్ల శనివారం ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు సంపత్‌కుమార్, రవిచంద్ర, వెంగమనాయుడు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో వారు మాట్లాడుతూ నారా లోకేష్ గతంలో యువగళం పాదయాత్రకు వచ్చిన సందర్భంగా కొత్తచెరువులో ఎస్‌టియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చినట్లు గుర్తు చేశారు. 117 జీవో రద్దు వల్ల ప్రభుత్వ పాఠశాలలకు జీవం పోసినట్లు అవుతుందన్నారు. ఆర్థిక విషయాల్లో కూడా సరైన నిర్ణయం తీసుకుని ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, శివయ్య, మల్లికార్జున, శంకరనారాయణ, హనుమంతు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పేద కళాకారులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని సుబ్బారావు పేట గ్రామ ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న పేద కళాకారు లకు శనివారం హైదరా బాద్ తెలుగు విశ్వవిద్యా లయ మాజీ జానపద విభాగం ప్రొఫెసర్ డాక్టర్ చిగిచెర్ల కృష్ణారెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. సంక్రాతి పండుగకు స్వగ్రామం వచ్చిన ఆయన గ్రామంలోని పేద కళాకారులకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అంజనప్ప, జానపద కళాకారులు, పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-తాడిమర్రి

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు, ఇతర జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కృష్ణవేణి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ ఎలాంటి జూదాలు నిర్వహించకుండా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశామన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పిహెచ్‌సిల తనిఖీ

ప్రజాశక్తి-నల్లచెరువు



పిహెచ్‌సిలో వైద్యులతో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ ఫైరోజ్ బేగం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఫైరోజ్ బేగం స్థానిక పిహెచ్‌సిని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. వివిధ విభాగాలతో పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పిహెచ్‌సి పరిధిలో ఎక్కువ ప్రసవాలు జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట వైద్యాధికారి డాక్టర్ కల్పన, సిహెచ్‌ఒ రామచంద్రారెడ్డి, సిబ్బంది సూర్యనారాయణరెడ్డి, శంకర, మంజుల రామానుంజులమ్మ, శోభారాణి, శ్రావణి, గౌరమ్మ ఉన్నారు.

ముదిగుబ్బ : మండలంలోని మలకవేముల పిహెచ్‌సిని డిఎంహెచ్‌ఒ ఫైరోజ్‌బేగం సందర్శించి రికార్డులను పరిశీలించారు. అలాగే వివిధ విభాగాలను, పరికరాలను తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట వైద్యులు నాగేంద్ర నాయక్, రోజా, సిబ్బంది వేణు గోపాల్ రెడ్డి, లక్ష్మీ నరసమ్మ, వినయ్‌కుమార్, మహ బూబ్‌బాషా, శైలజ పాల్గొన్నారు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ముదిగుబ్బ : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం తహశీల్దార్ నారాయణస్వామి, సిపిఎం నాయ కులు ప్రజాశక్తి-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ఆవిర్భావం నుంచి కార్మికులు, కర్షకులు, రైతులు, ఇలా అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు మండల కార్యదర్శులు ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, పోతులయ్య, మునాఫ్, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబ్జాన్, నౌషాద్, రహీం, చికెన్ రఫీ, టైలర్ ముత్తు, సిద్దయ్య పాల్గొన్నారు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

బాల్య మిత్రుడికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- కదిరి టౌన్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండోజి మోయిన్ ఖాన్‌కు బాల్య మిత్రులు రూ. 1.15 లక్షలు అందజేశారు. మానసధార సేవా సంస్థ, 1980 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు కలిసి మొత్తం రూ. 1.15 లక్షలను సేకరించి శనివారం కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్ల పల్లిలో ఉన్న స్పేస్ కళాశాలలో మోయిన్‌ఖాన్ తండ్రి తజముల్లాకు అందజేసినట్లు మానసధార సేవా సంస్థ నిర్వాహకులు ఎంఎస్.ప్రశాంత్ తెలిపారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఖాజాపీర్, రాజారెడ్డి, మైనుద్దీన్, అమర్నాథ్, రామాంజి, లక్ష్మీనారాయణ, నిజాం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మైనార్టీ నేతపై కత్తితో దాడి

ప్రజాశక్తి హిందూపురం

దాడిలో గాయపడిన హిదాయత్

పట్టణంలోని కోట ప్రాంతంలో నివాసం ఉంటున్న టిడిపి మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎండిఎస్ హిదాయత్‌పై శనివారం సాయంత్రం కొందరు వ్యక్తులు కత్తితో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు హిదాయత్ పట్టణంలోని ఇందిరా నగర్‌లో అతని స్థలంలో ఉన్న బోరు బావి ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్యర్థులు ఒక్కసారిగా కత్తితో పొడవడానికి ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఆయన కుడి చేయి అడ్డుపెట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పొట్టలోకి పొడిచారు. దీంతో హిదాయత్ పెద్దగా అరవడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. దాడిలో గాయపడిన హిదాయత్‌ను స్థానికులతో కలిసి కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చారు. ఈ సంఘటనపై హిదాయత్, అతని తమ్ముడులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మున్సిపల్ వారికి తమకు భూ వివాదం ఉందన్నారు. ఈ విషయంపై షాజహాన్, సుహేబ్ తదితరులు ప్రతిసారీ జోక్యం చేసుకుంటున్నారు. ఇదే విషయంలో తమపై పోలీసులను అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు సైతం బనాయించారు. గత వారం నుంచి చంపుతామంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. బెదిరింపులు తాళలేక శనివారం మధ్యాహ్నం టూటౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లినట్లు తెలిపారు. సిఐ అందుబాటులో లేక పోవడంతో సాయంత్రం వచ్చి ఫిర్యాదు చేద్దామని వెనక్కు వచ్చేశామన్నారు. ఈ విషయం తెలుసుకున్న షాజహాన్, సుహేబ్, వసీం, ఫయాజ్, సిద్దిక్‌లు కత్తితో దాడి చేశారన్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే టూ టౌన్ సిఐ అబ్దుల్ కరీం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకున్నారు.

వ్యవ'సాయం' అందేనా..?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా అంటూనే ప్రకృతి వైపరీత్యాలకు నిలయం. 2024లో అతివృష్టి, అనావృష్టి రెండూ నెలకొన్నాయి. ఇలా రెండు విధాలుగా రైతులు నష్టపోయారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు వైపులా నష్టాలే జరిగాయి. కరువు మండలాలకు సంబంధించి పంటనష్టం అంచనా వేయడానికి కేంద్ర కరువు బృందం ఈ వారంలో పర్యటించింది. ఆగస్టులో కరువు నెలకొంటే జనవరిలో కేంద్ర కరువు బృందం రావడం బట్టి పాలకులకు కరువు పట్ల ఏ మేరకు శ్రద్ధ ఉందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారి పర్యటన వివరాలను కూడా ఎక్కువగా బయటకు పొక్కనీయ కుండా అధికార యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుం ది. వారి పర్యటన వివరాలను కూడా మీడియాకు ముందుగా తెలియజేయకపోవడం గమనార్హం. అంతా గోప్యతతోనే అదును అయిపోయాక కరువు బృందం జిల్లా పర్యటన చెప్పింది. అది కూడా 4 గ్రామాల్లో పర్యటించి మమ అనిపించేసి వెళ్లిపోయింది. ఆగస్టు తరువాత పడిన వర్షాలతో ఎక్కడ చూసినా పచ్చదనం ఇప్పటికీ నెలకుని ఉంది. ఈ పరిస్థితుల్లో కరువు బృందం పంటనష్టాన్ని ఏ మేరకు అంచనా వేయగలిగిందన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. ఇక వర్షాలతోనూ ఈ ఏడాది పంటనష్టం సంభవించింది. ఈ లెక్కలను అధికారులు ప్రభుత్వానికి నివేదించి ఉంది. ఈ నష్టం అంచనాను కేంద్ర కరువు బృందం పరిశీలిస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది. మొత్తంగా వర్షాభావం, వర్షాలు రెండింటి వలన కూడా రైతులు ఈ ఏడాది పంటలు నష్టపోయారు. ఈ పంటనష్టంపై అధికార, విపక్ష పార్టీలు కూడా పెదవి విరుస్తున్నాయి. అన్ని మండలాలను కరువు మండలాలు ప్రకటించాల్సిందని కోరుతున్నారు. కాని కరువు పారా మీటర్సులో అన్ని మండలాలు ఫిక్స్ అవనందునే అన్ని మండలాలు కరువు మండలాల కింద రాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నష్టంలోనైనా రైతుకు ఏ మేరకు సాయం అందుతుందో చూడాల్సి ఉంది.

ఈ వారంలో ప్రధాన చర్చనీయాంశం అవుతున్నది హంద్రీనీవా. దీనికి లైనింగ్ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ వ్యతిరేకిస్తున్నారు. అనంతపురం జిల్లా వంటి కరువు ప్రాంతంలో వర్షాలు పడటమే తక్కువ. ఇటువంటి సమయంలో లైనింగ్ చేస్తే భూగర్భ జలాలలై దీని ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. లైనింగ్ చేయకుండా కేవలం వెడల్పు మాత్రమే చేయాలని సూచిస్తున్నారు. అది చేయడం వల్ల కాలువ చుట్టుపక్కల ప్రాంతాలన్నింటిలో భూగర్భ జలాలు అభివృద్ధి చెందడానికి వీలుంటుందంటున్నారు. 2012 నుంచి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ద్వారా నీళ్లు వస్తున్నాయి. ఈ కాలంలో చూసినప్పుడు కాలువ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు చాలా వరకు పెరిగి ఉన్నాయి. కావున వెడల్పు చేసి లైనింగ్ ఆపాలని కోరుతున్నారు. ప్రభుత్వం సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందన్న విమర్శలూ వ్యక్తమవు తున్నాయి. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది.

నేరాలు ఘోరాలు

కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ఎస్సీ కాలనీలో శనివారం చంటి(27) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు.. చంటి తల్లి శాంతమ్మ ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ వాచ్‌మెన్ గా విధులు నిర్వహిస్తోంది. తండ్రి నరసింహులు మున్సిపాలిటీలో స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. చంటి శుక్రవారం రాత్రి తల్లిదండ్రులతో గొడవపడ్డాడు. శనివారం ఉదయం ఎంతసేపటికీ గదిలో నుంచి బయటకు రాకపోవడంతో వెళ్లి చూడగా ఉరి వేసుకొన్నాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని సీతారాంపల్లి క్రాస్‌లో జాతీయ రహదారి వద్ద శనివారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని ఓ కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో సీతారాంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పోతలయ్య (42) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు..పోతలయ్య మామిళ్లపల్లి గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామమైన సీతారాంపల్లికి బయల్దేరాడు. గ్రామం క్రాస్ వద్దకి రాగానే వేగంగా వస్తున్న కారు ఢీ కొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు...

ప్రజాశక్తి-బత్తలపల్లి

బత్తలపల్లిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. బుక్కపట్నం మండలంలోని యాదాలంక పల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ 25 ఏళ్ల క్రితం బత్తలపల్లికి వచ్చి ఇక్కడే నివాసం ఉంటున్నారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. కుమారుడు నాగశేషు(24) అనంతపురంలో ఏసీ మెకానిక్‌గా పని చేసేవాడు. తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండగా దండించినందుకు గత బుధవారం రాత్రి యర్రాయపల్లి వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. ఇంటికి వచ్చి భోజనం చేస్తుండగా వాంతులు చేసుకున్నాడు. అనుమానం వచ్చి స్థానిక ఆర్‌డిటి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం బెంగుళూరుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సరిహద్దులో నిఘా పెంచండి

ప్రజాశక్తి-చిలమత్తూరు

కొడికొండ చెక్‌పోస్టులో తనిఖీలు చేస్తున్న అధికారులు

కర్నాటక-ఆంధ్ర సరిహద్దులో గట్టి నిఘా ఉంచాలని, వెంటనే నిఘా నేత్రాలు(సీసీ టీవి)లు ఏర్పాటు చేయాలని పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌బాబు, ఎక్సైజ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. వారు శనివారం కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద అబ్కారీ కేంద్రం, చెక్‌పోస్టని తనిఖీ చేశారు. ఆంధ్రా నుంచి కర్నాటకకు ఇసుక తరలి వెళ్లకుండా, కర్నాటక నుంచి అక్రమంగా మద్యం ఆంధ్రాలో ప్రవేశించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఇందులో భాగంగా సీసీ టీవిలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. వారి వెంట తహశీల్దార్ యూనస్‌బాబు, ఎస్ఐ మునీర్‌అహ్మద్, ఎక్సైజ్ శాఖ పుట్టపర్తి సిఐ నాగరాజు, ఓంసింహ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-సోమందేపల్లి

ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని పెనుకొండ సిఐ రఘువరన్, సోమందేపల్లి ఎస్ఐ రమేష్‌బాబు సూచించారు. వారు శనివారం సైబర్ నేరవాలపై స్థానిక కెనరా బ్యాంక్ సమీపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌లో సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు ఏ విధంగా ప్రజలను మోసం చేస్తారనే విషయాలను వివరించారు.

వడ్డే ఓబన్నకు ఘన నివాళి

కొత్తచెరువులో కేక్ కట్ చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

బత్తలపల్లిలో వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కొత్తచెరువు

స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటీష్ వారితో పోరాడిన ధీశాలి వడ్డే ఓబన్నను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపి బికె.పార్థసారధి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక పుట్టపర్తి రోడ్డులో ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి, కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వడ్డే ఓబన్న సర్వసైన్యాధిపతిగా ఉంటూ బ్రిటీష్ వారిని ఎదురించి దాడులు సైతం నిర్వహించారన్నారు. పోరాటాలు, మరణంలోను ఆయన వెంటే నడిచారన్నారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచి రాధా, మాజీ సర్పంచి మాణిక్యం బాబా, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారా యణ, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ ఎంపిటిసి వెంకటరాముడు, పెద్దన్న, వెంకటేశు, టిడిపి నాయకులు ఆలకుంట శ్రీనివాసులు, నల్లమాడ శంకర్, పెద్దన్న, నాగేందర్‌ప్రసాద్, సైకిల్ షాపు బాబా, తులసి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యూనస్‌బాబు ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఓబన్న చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, కొడికొండ బాలాజీ, వడ్డెర సంఘం నాయకులు వల్లపు శివకుమార్, విశ్వనాథ్, వెంకటేష్, నాగార్జున, శ్రీదేవి, కృష్ణమూర్తి, అశ్వర్థ, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : వడ్డే ఓబన్న పోరాటం యావత్తు తెలుగుజాతి గర్వించదగ్గదని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందామని వడ్డెర సంఘం నాయకులు తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, మాధవనాయుడు, కన్వీనర్లు శ్రీరాములు, సిద్దయ్య, రమణమ్మ, కౌన్సిలర్లు సప్తగిరి, హనుమంతు, బిజెపి–రామకృష్ణ, జనసేన–శ్రీదేవి, సూర్యనారాయణ, త్రివేంద్ర, బాబుల్‌రెడ్డి, రామలింగ, నారాయణనాయక్, బోయ నంజుండ, కురుబ నంజుండ, పి.శ్రీనివాసులు, చెంద్రాయుడు, సోము, గోపాల్, వడ్డెర సంఘం నాయకులు ఎల్లాద్రి, రాజు, నాగప్ప, నారాయణ, చంద్ర, మురళి, శ్రీహరి, సురేష్, ప్రకాశ్ పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నరేంద్రకుమార్, తహశీల్దార్ కార్యాలయంలో విఆర్వో నాగరాజు, రామాంజనేయులు ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, టిడిపి మండల కన్వీనర్ సిద్ధిలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సురేష్, మాజీ జడ్పిటిసి వెంకటరాముడు, నీరుగంటి చంద్ర, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి.ఆంజనేయులు, మండల వడ్డెర సంఘ అధ్యక్షులు మోహన్, మాగేచెరువు సర్పంచి నరసింహులు, శ్రీనివాసులు, డివి.ఆనంద్, శివప్ప, బాబయ్య పాల్గొన్నారు.

బత్తలపల్లి : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ స్వర్ణలత, సిఎస్ డిటి రామకృష్ణ, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నరసింహానాయుడు, ఈఓఆర్‌డి క్రిష్టప్ప, ఎఒ శ్రీనివాసులు, పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ నారాయణస్వామి, వడ్డెర సంఘం నాయకులు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రతాప్, మంజుల రాధాకృష్ణ, మూర్తి, బొజ్జప్ప, శంకర్, వెంకటేష్, రాజు, తిరుపతయ్య, రామంజి, చంటి, అశోక్, రాజా, ప్రశాంత్, అంజి, మహేష్, లోకేష్, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : స్థానిక ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల్లో ఎంపిడిఒ సాయిమనోహర్, తహశీల్దార్ నటరాజ్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కుమార్, ఎన్నికల తహశీల్దార్ ఈశ్వరయ్య, ఎఒ అబ్దుల్ నబి, సీనియర్ అసిస్టెంట్ జె.సుబ్రహ్మణ్యం, అరుణమ్మ, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

తాడిమర్రి : మండలంలోని శివంపల్లి గ్రామానికి చెందిన గోగుల రాము సమక్షంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డేరంగుల రమణయ్య, మగ్గం రమణయ్య, పెద్ద హనుమంతు పాల్గొన్నారు.

గాండ్లపెంట : టిడిపి మండల కన్వీనర్ సి.కొండయ్య, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగరాజు, మండల అధ్యక్షుడు శ్రీరాములు, వడ్డే కులస్తులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : వడ్డెర సంఘం నాయకుడు డేరంగుల ఆది ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ కూడలిలో వడ్డెర్లు వడ్డే ఓబన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వడ్డెర్లు కేతన వెంకటపతి, వెంకటేష్, కేతన ప్రభాకర్, ఆంజనేయులు, గోగుల లక్ష్మీనారాయణ, మంజులరమణ, నరేంద్ర, పెద్దన్న, ఆటో వీరనారప్ప, వెంకటేష్, మల్లెల శ్రీనాథ్, రాకేష్ పాల్గొన్నారు.

హిందూపురం : వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని హిందూపురం పట్టణంలోని శ్రీకంఠాపురం సర్కిల్లో ఉన్న ఆయన విగ్రహానికి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పాల్గొని ఓబన్న గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర బోయ కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, నెట్టప్ప, అమర్నాథ్, ప్రెస్ వెంకటేష్, మోద శివ, టైలర్ గంగాధర్, కౌన్సిలర్లు సతీష్, గిరి, వెంకటేష్, సునీల్ కుమార్, దుర్గ నాని, వడ్డెర నాయకులు అక్కులప్ప, వెంకటేష్, నాగరాజు, శివగోవింద్, నారాయణ స్వామి, మంజునాథ్ పాల్గొన్నారు. లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు ఓబన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవి, రచయిత రచించిన వడ్డే ఓబన్న జీవిత చరిత్ర పుసకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ప్రసాద్, రంగప్ప, నాగరాజు, స్థానిక కాన్సిలర్ మంజుళ, అశ్వర్థప్ప పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న ఆశయ సాధనకు కృషి

రొద్దం : మండలంలోని బొక్కసంపల్లి గ్రామంలో వడ్డే కులస్తులు, టిడిపి నాయకులు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ వడ్డెర్లు ఐకమత్యంతో హక్కులు సాధించుకుందామన్నారు. వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ఇందుకు కృషి చేసిన మంత్రి సవిత, ఎంపి బికె.పార్థసారధికి కృతజ్ఞతలు తెలి పారు. పాఠ్యపుస్తకాల్లో వడ్డే ఓబన్న జీవిత చరిత్రను చేర్చాలని కోరారు. వడ్డెర్లు రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బి.రామ కృష్ణచౌదరి, ఫీల్డ్ అస్టిటెంట్ వడ్డే బాలమురళి, బొక్కసంపల్లి పంచాయతీ వడ్డెర సంఘం కులస్తులు పాల్గొన్నారు.

పెనుకొండలో వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

రొద్దంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వడ్డెర సంఘం నాయకులు, ప్రజలు

మినీ గోకులాలను సద్వినియోగం చేసుకోండి

ప్రారంభోత్సవంలో ఎంపి పార్థసారధి, ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె

ప్రజాశక్తి-కొత్తచెరువు

పశువుల సంరక్షణ కోసం రైతులు మినీ గోకులాలను వినియోగించుకోవాలని ఎంపి పార్థసారధి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ కింద ప్రభుత్వం మండలంలోని నాగిరెడ్డిపల్లి, కొత్తదేవరపల్లి, ఇల్లవెంకటంపల్లి గ్రామాల్లో రైతులకు మినీ గోకులాలు మంజూరు చేసింది. వాటి నిర్మాణాలు పూర్తి కావడంతో శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో 300 మినీ గోకులాలను మంజూరు చేసిందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మినీ గోకులాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎడి పాటిల్ మల్లేష్‌గౌడ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివా సులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, నాయకులు సుబ్ర హ్మణ్యం, వెంకటేశు, నాగేంద్ర, గురప్ప, గురుమూర్తి, కిరణ్, పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం మినీ గోకులాలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. మండలంలోని పెడపల్లి, జగరాజుపల్లి, బత్తలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మినీ గోకులాలను వారు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 300 మినీ గోకులాలు మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయ్‌కుమార్, నాయకులు శ్రీరామనాయక్, శ్రీరామిరెడ్డి, పుల్లప్ప, బొమ్మయ్య, శివప్ప, కుళ్లాయప్ప, వనం కృష్ణారెడ్డి, వైకుంఠం, నాగరాజు, మహేష్, శ్రీనివాసులు, బాలునాయక్ పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండలంలోని గాండ్లపెంట, కటారుపల్లి, నల్లగుట్టతండా, తదితర గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన గోకులం షెడ్లను ఎంపిడిఒ బి.వెంకటరమణారెడ్డి, ఎపిఒ మంజునాథ్, టిడిపి మండల కన్వీనర్ సి.కొండయ్య ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మిగిలిన గ్రామాల్లో త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి చెన్నకేశవ నాయక్, సర్పంచులు ఎస్.శివప్పనాయుడు, శాంతమ్మ, టిడిపి రాష్ట్ర సెక్రటరీ డి.ఆనంద్, నాయకులు పి.రామానుజులరెడ్డి, రవినాయక్, సత్యవతి, వెంకటరమణనాయక్, చిన్నోడు, రైతులు పాల్గొన్నారు.

మడకశిర : మండలంలోని వైబి.హళ్లి పంచాయతీలోని కోనప్ప పాళ్యం గ్రామంలో సుంకమ్మ వారి శ్రీనివాస్‌కు మంజూరైన గోకులం షెడ్డును మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఎపిడి లక్ష్మీనారాయణ, టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సర్పంచి రామాంజనేయులు, రవీంద్రారెడ్డి, శీనప్ప, కుమార్, నరసేగౌడ్, తిమ్మప్ప, ఆయకట్టు ఛైర్మన్ వెంకటశివారెడ్డి, మాజీ ఎంపిటిసి నాగప్ప, డీలర్ శ్రీనాథ్‌రెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ లక్ష్మీనారాయణ, ప్రసాద్, శివశంకర్, టెక్నికల్ అసిస్టెంట్ దివాకర్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండలంలోని గుడ్డం నాగేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ గోకులం షెడ్లను ఎపిడి శివానందనాయక్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నరేంద్రకుమార్, టిడిపి మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, పార్లమెంట్ కార్యదర్శి నీరు గంటి చంద్రశేఖర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులు గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ సోమశేఖర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, చాకర్లపల్లి శ్రీరాములు, భానుకీర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ వసంత్ కుమార్ పాల్గొన్నారు.

గుడిబండ : మండలంలోని రాళ్లపల్లి పంచాయతీలో మహిళా రైతులు రత్నమ్మ, లీలావతి, సన్నమ్మలకు మంజూరైన గోకులం షెడ్లను ఎపిడి లక్ష్మినారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు లోకేష్, దాస్, తిరుమలగౌడ్, మాజీ సర్పంచి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ నజీర్, డీలర్లు రియాజ్‌బాషా, జయపాల్, జగదీష్, లోకేష్, చిత్తప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ దాదు, నాయకులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

నంబులపూలకుంట : మండలంలోని గౌకనపల్లి, వెలిచలమల, నంబులపూలకుంట గ్రామాల్లో అధికారులు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో గోకులం షెడ్లను ప్రారంభించారు. ఎంపిడిఒ అంజనప్ప మాట్లాడుతూ మండలంలో 42 గోకులం షెడ్లు మంజూరయ్యాయన్నారు. రైతులు పాల ఉత్పత్తి సేకరణతో జీవనోపాధి పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు, బిజెపి కన్వీనర్ బాబ్జాన్, ఈవోఆర్డీ మాధవరెడ్డి, ఏపీవో చంద్రశేఖర్, టైపిస్ట్ ప్రేమశేఖర్, క్షేత్ర సహాయకులు లక్ష్మయ్య, బాబాఫకృద్దీన్, రైతులు పాల్గొన్నారు.

తనకల్లులో గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టిడిపి నాయకులు

మడకశిరలో గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి నాయకులు